


నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ




■ జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల సూర్యా మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 219 కేంద్రాలు ద్వారా 6 వేల 322 మంది రైతుల వద్ద నుండి 50 వేల 707 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 3 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 58 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి




■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో త్రాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేతిపంపులు చెడిపోయినట్లయితే అదే రోజున మరమ్మతులు చేపట్టి ప్రజలకు నీటిని అందించాలని తెలిపారు. బోరు బావులు, పైపు లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, గ్రామాలలో త్రాగునీటి వనరులను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, ఆ ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట వ్యవసాయ బావులు, పంపు చెట్ల నుండి నీటిని నమోనాలను సేకరించి త్రాగేందుకు ఉపయోగపడతాయో పరిశీలించాలని, అవసరమైన నిధులను మంజూరు చేయడానికి, గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసిన గ్రామాల వివరాల నివేదిక అందించాలని, గిరి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని, మండలంలోని 28 గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై దినపత్రికలలో వచ్చే కథనాలపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా రూపొందించాలని, అర్హుల పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని, అనర్హుల పేర్లు ఉన్నట్లయితే సంబంధిత కార్యదర్శి, పరిశీలన చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ

■ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల సూర్యా మేజర్ న్యూస్ :**

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం



జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే.



**కాగజ్నగర్, మే 7, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్ నగర్ పట్టణం సర్పిల్క్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు. బుధవారం బాబాపూర్, కల్వాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అనూష, లోకేష్ లు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా వారిని అభినందించి శాలువాతో సత్కరించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ రోజుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి చదువుకు దూరమవుతున్నారని కావున వాటికి ప్రభావితం కాకుండా ఉన్నతమైన స్థాయిలో నిలిచి తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమాదేవి, ఆశ్రమ పాఠశాల అధికారులు ఉద్ధవ్, శకుంతల, ఖమర్ హుస్సేన్, చిరంజీవి, శ్రీనివాస్, గోపి, భారతి, రవీందర్, ఉపాధ్యాయులు ప్రీతి, అశోక్, సోమయ్య, కన్నయ్య, నాందేవ్, వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రతిఫలాలు అందుతాయి

■ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్ అన్నారు తిర్యాని మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వారితోపాటు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ వారితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు ముందుగా వారికి మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం మండలంలోని వివిధ సమస్యలను కార్యకర్తలతో అడిగి తెలుసుకున్నారు మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా అంబేద్కర్ ఆశయాలను నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం దుష్ప్రచారం సృష్టిస్తుందని దానికి దీటుగా ప్రతి ఒక్క కార్యకర్త సమాధానం తెలిపే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ప్రతిఫలాలు దక్కుతుందని అన్నారు మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఒక నికార్సైన కార్యకర్తల తమకు ఎల్లప్పుడూ పనిచేస్తానని తెలిపారు ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో 29



గ్రామపంచాయతీలలోని సర్పంచులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ల గెలుపు కు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తోడ్పడాలని వారన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, యూత్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు రాయి సీడం వినోద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడగల అమర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, ఆత్రం వినోద్ మోతిరామ్, మాజీ సర్పంచ్ కురిసెంగ దేవ్, కురిసేంగ బాధిరావు, తుమరం గోపాల్, సీడం జగన్నాథరావు, వెడ్మా శంకర్, గుండం రారాజు, సైదాన్ లచ్చన్న, అశోక్, చాకటి జగన్, బుద్దే విజయ్, చిన్నయ్య, పులి కొమురయ్య అమెరిశెట్టి గట్టయ్య, పనస సంతోష్ ఎదుల భీమయ్య, ఆత్రం వెంకట్రావు బోర్లకుంట యువరాజ్, చిత్తారి రాజేశం, అర్క సోము, సింగారపు బాపు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి

■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు క్రమ పద్ధతిలో టోకెన్లు జారీ చేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలనుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని, అకాల వర్షాలు, ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యంలో తాలు, దుమ్ము లేకుండా



నిబంధనల ప్రకారం తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. బియ్యం గింజల నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు వినోద్ స్వామి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్, ఐకెపి సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలి .

■ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం

**కాగజ్ నగర్, మే 7, సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారాన్ని అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కాగజ్ నగర్ మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రులను సందర్శించి రోగులకు అందిస్తున్న ఆహారం మెనూ, ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా




వ్యవహరించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. వంటశాలను సందర్శించి రోగులకు అందించే ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలు వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వినోద్, వాసుదేవ్, అధికారులు ప్రశాంత్, సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

■ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్

**మంచిర్యాల సూర్యా మేజర్ న్యూస్ :**
జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎం ఎస్ ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మేనేజ్మెంట్/కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్లో %ఒఒఒ.అఱఎంఎవ.ట్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ -25 లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

## కైర్ గాం లో త్రాగునీటికి ఇబ్బంది లేదు

■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగునీటిని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం కైర్ గాం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు లేనప్పటికీ గ్రామంలో 2 ప్రభుత్వ త్రాగునీటి బావులు, 2 చేతిపంపులతో పాటు ప్రతి నివాసానికి వ్యక్తిగత బావులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో నల్ల కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందని, నల్ల కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని నిరంతరం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సహజనీటి వనరులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేదని తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలో సైతం ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1 వేయి 138 హ్యాబిటేషన్లకు గాను 40-50 మినహా అన్ని ప్రాంతాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఆ ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## దాగూర్ స్టేడియంలో 10, 11 వ తేదీలో ఆర్ ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు

**రామకృష్ణాపూర్, మే 07, సూర్య మేజర్ న్యూస్ :**
ఈ నెల 10, 11 వ తేదీల్లో ఆర్ ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను స్థానిక ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ రాజు తెలిపారు. బుధవారం స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పట్టణంలో ఉన్నటువంటి పిఇటిలు, సీనియర్ క్రీడాకారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పోటీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సమ్మయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, వసుధ హాస్పిటల్ చైర్మన్ ప్రశాంత్, కోఆర్డినేటర్ శివ, టిఈటి లు బెల్లం శ్రీనివాస్, కుమార్, రంజిత్, రాజేశం, రవి, రాంమోహన్ పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు

- బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి ప్రత్యేక వైద్యులు



**బెల్లంపల్లి, మే 07, సూర్య మేజర్ న్యూస్ :**
సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగుల వైద్య సేవల కోసం మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తుందని బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి( పర్సనల్ మేనేజర్) రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఏరియా ఆసుపత్రుల్లో వారంలో కొన్ని రోజులు ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారన్నారు. అందులో భాగంగానే బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి లో ప్రతి శుక్రవారం జనరల్ మెడిసిన్, ఆర్తోసర్జన్, సైక్రియటిస్ట్, మరియు ప్రతి మంగళవారం జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోవాలని కోరారు.

## ఇటుక బట్టీలను తనిఖీ చేసిన అటవీశాఖ అధికారులు




**సారంగాపూర్,ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని బీరవెల్లి,ప్యారామూర్, గ్రామ శివారులలో గల ఇటుక బట్టీలను బుధవారం రోజు తనిఖీ చేసినట్లు మండల అటవీ శాఖ ఉపక్షేత్ర అధికారి నజీర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ ఇటుక బట్టి లను కాల్చేందుకు కట్టేలకు బదులుగా చార్కోల్,ఉనుక ను వాడాలని ఇటుక బట్టి యజమానులకు ఆదేశించారు.అయన వెంట ఎఫ్ఎస్ఓ లు రషీద్,ఫరూక్ అలీ,ఎఫ్ బివో లు భీమేష్, మీనా,సంధ్యా లు ఉన్నారు.

## ముగ్గురు బైక్ దొంగల అరెస్టు 12 బైకుల స్వాధీనం

- డిసిపి ఎగ్గడి భాస్కర్

**జన్నారం, మే 07, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం ఇంధన్ పల్లి కొమరం భీం విగ్రహం వద్ద బుధవారం ఉదయం ఇద్దరు రెండు బైక్లపై అక్కడికి చేరుకోగా, అనుమానంతో ఆ ఇద్దరినీ విచారించగా బైక్ దొంగలని తేలడంతో వారిని అరెస్టు చేయడం జరిగిందని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి




భాస్కర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ ల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ రెండు బైకులపై వచ్చిన నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బత్తుల పరమేష్, ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి రెంకల నరేష్, అలాగే జన్నారం




మండలం కలమడుగు గ్రామానికి చెందిన లావుడియా హరికృష్ణ లను పూర్తి వివరాలను సేకరించగా జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేష్ అనే వ్యక్తి, దస్తురాబాద్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొట్టే బానేష్ లతో కలిసి టీమ్ గా ఏర్పడి బైకు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి 12 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ 360000 ఉంటుందని తెలిపారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన కంచర్ల నరేష్ అనే వ్యక్తి మార్చి 5న జన్నారం మండల కేంద్రంలో గల ఉడిపి హోటల్ ముందు బైకు పెట్టి హోటల్ లోపలికి వెళ్లి టీ తాగి బయటకు వచ్చి చూసేసరికి ఎవరో బైకు దొంగిలించుకుపోయారని, అదే నెల 8న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి జగిత్యాల, బెల్లంపల్లి, మంచిర్యాల, జన్నారం మండలాల నుంచి ఎవరికి అనుమానం రాకుండా బైకు దొంగతనాలకు పాల్పడి, తక్కువ ధరకు అమ్మి విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి ఈ వ్యవహారాన్ని ఎంచుకున్నారని తెలిపారు. ప్రస్తుతం బత్తుల పరమేష్, రేంకల నరేష్, లావుద్య హరికృష్ణ లను అరెస్టు చేయడం జరిగిందని, సంపంగి రమేష్, కొట్టే బానేష్ లు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఈ నిందితులను లక్షెట్టిపేట సీఐ నరేందర్ ఆధ్వర్యంలో పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై గుండేటి రాజ వర్ధన్, హెడ్ కానిస్టేబుల్ తుకారం, మహమ్మద్ గౌస్ కానిస్టేబుల్ సురేష్, వెంకటేష్ లను డిసిపి భాస్కర్ అభినందించారు.

## గీత కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

- పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్ :**
గీత కార్మికులను ఆదుకున్న బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ అన్నారు. తిర్యాని మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గౌడ కులస్తులు వారికి ఘన స్వాగతం పలికారు ముందుగా మండల కేంద్రంలోని స్థానిక రేణుక




ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తిర్యాని మండల గౌడ కులస్తులు వారికి శాలువలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులను ఆదుకునే బాధ్యత తమపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు కాటమయ్య కిట్టుతో గౌడ కులస్తులను ఆదుకునే ప్రక్రియను చేపట్టినట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తా గౌడ కులస్తుల సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తులందరికీ కాటమయ్య కిట్టు తో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ గోని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, మండల అధ్యక్షులు జుంగోని అశోక్ గౌడ్, యూత్ అధ్యక్షులు బొంగోని సాగర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల లచ్చ గౌడ్, సభ్యులు గుర్రపు బాప గౌడ్, పెరుమాండ్ల బాలేష్ గౌడ్, గున్నాల శ్రీనివాస్ గౌడ్, గున్నాల నారాయణ గౌడ్, యూత్ సభ్యులు గుర్రపు సాగర్ గౌడ్, తీగల సాయిరాం గౌడ్, పడాల రాజశేఖర్ గౌడ్, బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు,

- ఆసుపత్రికి తరలించిన డిసిపి



**జన్నారం, మే 07, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం చింతగూడ, పైడిపల్లి గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో మంచిర్యాల నుంచి జన్నారం వస్తున్న డిసిపి ఎగ్గడి భాస్కర్ ప్రమాదం జరిగిన చోట వాహనాన్ని ఆపి గాయాలకు గురైన ఇద్దరినీ ఒక ఆటోలో చికిత్స నిమిత్తం జన్నారం ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాలకు చెందిన మచ్చర్ల వెంకటేష్, మచ్చర్ల బాపురావు లు బైకుపై జన్నారం వస్తుండగా అదుపుతప్పి కింద పడిపోయారని ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. వీరిలో బాపురావు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు మంచిర్యాలకు తరలించడం జరిగిందని ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు.